బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

కదుర్ల రాజేశంను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట, సెప్టెంబర్ 5 : పట్టణంలోని పలువురు బాధిత కుటుంబాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గురువారం పరామర్శించారు. కాలుగాయంతో బాధపడుతున్న కౌన్సిలర్ సాయన్నగారి సుందర్ కుమారుడు బీఆర్ఎస్ యువ నాయకుడు లిఖిత్‌ను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకురాలు అర్చన రెడ్డిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని ఆడిగితెలుసుకున్నారు. ఒకటో వార్డుకు చెందిన పార్టీ సీనియర్ నాయకుడు కదుర్ల రాజేశం తండ్రి ఐలయ్య మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు రాజనర్సు, పాల సాయిరాం, కొండం సంపత్‌రెడ్డి, మారెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మల్లన్న ఆలయంలో అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్‌వాల్

చేర్యాల, సెప్టెంబర్ 5 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి గురువారం అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్‌వాల్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అర్చకులు, సిబ్బంది అడిషనల్ కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్ర మంలో ఆలయ ఏఈవో శ్రీనివాస్, పర్యవేక్షకుడు శ్రీరాములు, కొమురవెల్లి ఎస్సై రాజు, ఎంపీడీవో, తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

వర్షాలకు కూలిన ఇండ్ల పరిశీలన

కూలిన ఇండ్లను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్, కమిషనర్

చేర్యాల, సెప్టెంబర్ 5 : మున్సిపాలిటీ పరిధిలోని 1, 11, 12వ వార్డుల్లో ఇటీవల కురిసిన వర్షాలకు కూలిపోయిన ఇండ్లను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణిశ్రీధర్‌రెడ్డి, కమిషనర్ నాగేందర్ పాల కవర్గ సభ్యులు, అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఇండ్లు కూలిపోయిన వారికి వెంటనే నూతన గృహాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చెవిటి లింగం, పచ్చిమడ్ల సతీశ్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గణేశ్ మట్టి విగ్రహాలు పంపిణీ

చేర్యాలలో మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న మహిళ సమాఖ్య అధ్యక్షురాలు

చేర్యాల, సెప్టెంబర్ 5 : వినాయక చవితిని పురస్కరించుకొని స్త్రీ నిధి మండల సమాఖ్య ఆధ్వర్యంలో పట్టణంలో గురువారం ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఎం ప్రకాశ్ మాట్లాడుతూ.. వాతావరణ కాలుష్యం, నీటి కాలుష్యం నివారించేందుకు మట్టి విగ్రహాలను వినియోగించాలన్నారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత, సీసీలు చంద్రమౌళి, పోచమ్మ, బ్యాంక్ అధికారులు, వీవోఏలు పాల్గొన్నారు.

రైతులు ఆధునిక సాంకేతికత అందుకోవాలి

- రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు అండగా ఉంటాం
- కలెక్టర్ మనుచౌదరి
- అక్కన్నపేటలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతుల సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

అక్కన్నపేట, సెప్టెంబర్ 5 : రైతులు వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకెళ్లాలని కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రసిద్ధ, ప్రహర్ష రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఆధ్వర్యంలో కృషి కల్ప సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. వ్యవసాయాన్ని వర్తక దిశగా మల్చుకొని లాభాలు పొందాలన్నారు. వరి, మక్కజొన్న, పత్తి పంటల సాగుతో పాటు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వాణిజ్య, పప్పుదినుసులు, కూరగాయలు, పూలు, పండ్లు తదితర వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కొనసాగుతున్న నాబార్డు, ఉద్యానవన, వ్యవసాయ శాఖల సహాయ, సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు కావాల్సిన నిధులు, అవసరమైన సామగ్రి, ఇతరత్రా వాటిని సమకూరుస్తామన్నారు. రైతులు పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర , మార్కెటింగ్ సౌకర్యం, రవాణ అంశాలనై చర్చించారు. అనంతరం గండిపల్లి, మల్లంపల్లి పరిధిలోని రైతు ఉత్పత్తిదారుల సంఘాల పాలక వర్గ సభ్యులు, ప్రకృతి పర్యావరణ సంస్థ ప్రతినిధులు, రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, నాబార్డు, ఉద్యానవన, వ్యవసాయ, మత్స్య, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజిద్దాం

ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాలను నెలకొల్పి పూజించాలని కలెక్టర్ మనుచౌదరి పిలుపునిచ్చారు. ఐకేపీ (సెర్ప్) ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రారంభించారు. సెర్ప్ ఆధ్వర్యంలో చేపట్టిన మట్టి వినాయకల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మాజీ ఎమ్మెల్సీ రాజలింగం

చేర్యాల, సెప్టెంబర్ 5 : జనగామ నియోజకవర్గంలోని చేర్యాల, బచ్చన్నపేట మండలాల పరిధిలోని లబ్ధిదారులకు గురువారం పట్టణంలో మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం గౌడ్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్, చేర్యాల విజయ డెయిరీ చైర్మన్ అంజిరెడ్డి, సిద్దిరాములు, యూత్ నాయకులు సతీశ్, రవి పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

మృతురాలి కుటుంబానికి బియ్యం, ఆర్థిక సహాయం చేస్తున్న అంజిరెడ్డి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 5 : మండల కేంద్రంలో వారం క్రితం వృద్ధురాలు మొగుళ్ల మల్లవ్వ మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట అంజిరెడ్డి గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆర్థిక సాయంతో పాటు బియ్యం బస్తాను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ధర్మారం బాబు, దార మల్లయ్య, మొగుళ్ల స్వామి, ఐల్లం, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల పనితీరుపై అధికారుల ఆరా

వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

గజ్వేల్, సెప్టెంబర్ 5 : మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం మహారాష్ట్ర గ్రూప్ వన్ అధికారుల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా మహిళా సంఘాల పనితీరును తెలుసుకొన్నారు. అహ్మదీపూర్‌లో ఎఫ్‌పీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హైరింగ్, ఫర్టిలైజర్ సెంటర్లను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం దిలాల్‌పూర్‌లోని జూట్ బ్యాగుల తయారీ విధానం, పాఠశాల విద్యార్థుల యూనిఫాంలు కుడుతున్న కుట్టు మిషన్ కేంద్రాన్ని సందర్శించి మహిళా సమాఖ్య సంఘాల పనితీరును తెలుసుకున్నారు. కార్యక్రమంలో మహారాష్ట్ర అధికారులు, అదనపు డీఆర్‌డీవో మధుసూదన్, డీపీఎం వాసుదేవ్, వినురుద్‌రెడ్డి, దుర్గాప్రసాద్‌తో పాటు సీసీలు, ఎంఎస్ఏ, ఎంఎస్‌వో సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలమైన ఇండ్ల తొలిగింపునకు సహకరించాలి

20వ వార్డులో శిథిలమైన ఇంటి తొలగింపును పరిశీలిస్తున్న చైర్‌పర్సన్

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 5: శిథిలమైన ఇండ్ల తొలిగింపునకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. పట్టణంలోని 20వ వార్డులో శిథిలమైన ఇంటిని జేసీబీతో గురువారం తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వర్షాల కారణంగా శిథిలమైన ఇండ్లు కూలిపోయే ప్రమాదం పొంచి ఉందని, వాటిని తొలిగించేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్ వాల సుప్రజ తదితరులు ఉన్నారు.

బట్ట ఫ్లెక్సీలను వాడుదాం-పర్యావరణాన్ని కాపాడుదాం

సిద్దిపేట, సెప్టెంబర్ 5 : పర్యావరణ పరిరక్షణ కోసం ఇక నుంచి బట్ట ఫ్లెక్సీలను వాడుదామని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ అన్నారు. గురువారం సిద్దిపేట మున్సిపల్ కార్యాయలంలో ఫ్లెక్సీ ప్రింటింగ్ యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో ప్రచారాలకు, శుభాకాంక్షలు తెలియ జేసేందుకు బట్ట ఫ్లెక్సీలను మాత్రమే వాడాలన్నారు. ప్లాస్టిక్ ఫ్లెక్సీలను ముద్రిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

స్పందించిన కమిషనర్

సిద్దిపేట, సెప్టెంబర్ 5 : పట్టణంలోని వీ మార్ట్ వెనుక వర్షం కారణంగా నీరు నిలిచి రోడ్డుపై వాహనదారులకు ఇబ్బందిగా ఉందని ఫేస్ బుక్‌లో శేఖర్‌గౌడ్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్‌కుమార్ పారిశుధ్య సిబ్బందితో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకొన్నారు. 25వార్డులో సీసీ రోడ్లు వేయాలని కౌన్సిలర్ యోగీశ్వర్ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు.

మాజీ ఎమ్మెల్యేను విమర్శించే అర్హత మీకు లేదు

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్, సెప్టెంబర్ 5: హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌ను విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్ అన్నారు. గురువారం హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. హుస్నాబాద్‌లో అనేక సమస్యలతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతుంటే వారి సమస్యలను పరిష్కరించకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీని, నాయకులను విమర్శించడమే కాంగ్రెస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ బొజ్జ హరీశ్, నాయకులు పాకాల శ్యాంసుందర్, రాజునాయక్, బత్తుల జీవన్, జేరిపోతుల సునీత, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

జగదేవ్‌పూర్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో యాదగిరి

జగదేవపూర్, సెప్టెంబర్ 5 : మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గణేశ్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎంపీడీవో యాదగిరి అన్నారు. గురువారం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. మండపాల వద్ద ఏర్పాటు చేసుకునే విద్యుత్ కనెక్షన్ల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలని ఏఈ శివశంకర్ తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రఘువీరారెడ్డి, ఎంపీవో ఖాజామోహినొద్దీన్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

వర్గల్‌లో..

వర్గల్, సెప్టెంబర్ 5 : వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా జరుపుకోవాలని తొగుట సీఐ లతీఫ్ తెలిపారు. గురువారం బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న వినాయక ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు సూచనలు చేశారు.

మద్దూరులో..

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 5: వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని చేర్యాల సీఐ శీను అన్నారు. గురువారం ధూళిమిట్టలోని గ్రామ పంచాయతీ ఆవరణలో పండుగల నేపథ్యంలో శాంతికమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మండపాల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ధూళిమిట్ట తహసీల్దార్ మధుసూదన్, ఎస్సై షేక్ మహబూబ్, లైన్‌మెన్ సత్తయ్య, మాజీ జడ్పీటీసీ నాచగోని పద్మావెంకట్‌గౌడ్, చందు, రషీద్, కరీం, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకోవాలి

పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకులను ఏర్పాటు చేసుకోవాలని మద్దూరు, ధూళిమిట్ట తహసీల్దార్లు సంజయ్‌కుమార్, మధుసూదన్ అన్నారు. గురువారం మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్ అధ్యక్షతన గణేశ్ ఉత్సవాలపై ఉత్సవాల నిర్వాహకులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎస్సై షేక్ మహబూబ్, విద్యుత్ ఏఈ సుధీర్, ఏపీఎం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సహకరించాలి

మర్కూక్, సెప్టెంబర్ 9 : వినాయక చవితిని పురస్కరించుకొని మండపాల కమిటీ నిర్వాహకులు పోలీస్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారుల సూచనలు పాటిస్తూ సహకరించాలని తహసీల్దార్ కోరారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో అన్ని శాఖల అధిరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక ఉత్సవ కోఆర్డినేషన్ కమిటీని వేశారు. కార్యక్రమంలో ఎస్సై దామోదర్, ఎంపీవో రాజలింగం, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలకిషన్

బెజ్జంకి, సెప్టెంబర్ 5: మండల పరిధిలోని తోటపల్లికి చెందిన జాలరి సందరి లక్ష్మణ్ ఇటీవల మృతి చెందాడు. గురువారం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, నాయకులు లింగాల లక్ష్మణ్, బోయిని పల్లి శ్రీనివాస్‌రావు, మాశం బాబు, బోయినిపల్లి సాయిరావు తదితరులు ఉన్నారు.

వనితా క్లబ్ సేవలు అభినందనీయం

రక్తదానం చేస్తున్న వాణి వీరేశం దంపతులు

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 5 : సిద్దిపేట వాసవి వనితా క్లబ్ సేవలు అభినందనీయమని క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ భానూరి నర్సింహులు కొనియాడారు. గురువారం అభయ జ్యోతి మనోవికాస కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. మానసిక విద్యార్థులకు 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. అనంతరం అత్యవసరంగా ఒక్కరికీ రక్తం అవసరం కావడంతో క్లబ్ అధ్యక్షురాలు వాణి, వీరేశం దంపతులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, నేతి వేణు, మంకాల నవీన్‌కుమార్, శ్రీనివాస్, కృష్ణవేణి, అమర్‌నాథ్, వనజ, మాధవి, రజని, మంజుల పాల్గొన్నారు.

సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

చేర్యాల, సెప్టెంబర్ 5 : విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సీఐ శీను సూచించారు. హుస్నాబాద్ షీ టీమ్ బృందం, చేర్యాల సీఐ శీను ఆధ్వర్యంలో పట్టణంలోని గాయత్రి హై స్కూల్ విద్యార్థులకు మహిళా రక్షణ చట్టాలు, షీ టీమ్ నిర్వహిస్తున్న విధులు, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అక్బర్‌అలీ, షీటీమ్ బృందం సభ్యులు సదయ్య, హెచ్‌సీ, మహిళా పీసీలు స్వప్న, ప్రశాంతి, కృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

గజ్వేల్, సెప్టెంబర్ 5 : పట్టణంలో గీతాంజలి కళాశాల విద్యార్థులకు గురువారం సీఐ సైదా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

గజ్వేల్, సెప్టెంబర్ 5: ప్రభుత్వ హాస్టళ్లలో ఉంటూ చదువుకునే విద్యార్థులకు వెంటనే డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డీబీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం డిప్యూటీ తహసీల్దార్ భార్గవ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండస్వామి,నాయకులు వేణు, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 5 : అధిక వర్షాలతో పత్తి చేలల్లో నీరు నిలిచి దెబ్బతింటున్న పంటల రక్షణకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. గురువారం మండలంలోని అలిరాజ్‌పేటలో క్షేత్ర పర్యటన చేసి పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సలహాలు ఇచ్చారు. ఆయన వెంట పలువురు రైతులు ఉన్నారు.

వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన

మర్కూక్, సెప్టెంబర్ 5 : మండలంలోని ఇప్పలగూడెం, చేబర్తి గ్రామాల్లో అధిక వర్షాలకు దెబ్బతిన్న పత్తి పంటను మండల వ్యవసాయ అధికారి నాగేందర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సలహాలు ఇచ్చారు. ఆయన వెంట ఏఈవోలు, రైతులు ఉన్నారు.

రెడ్డి జాగృతి మండల అధ్యక్షుడిగా దయాకర్‌రెడ్డి

రాయపోల్, సెప్టెంబర్ 5 : రెడ్డి జాగృతి మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గల్ప దయాకర్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు దేవుడి నర్సింహారెడ్డి నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ గ్రామాన సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని, జిల్లా అధ్యక్షుడితో పాటు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ వసతి గృహాల్లో అధికారుల తనిఖీ

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 5 : కొండపాక మండల పరిధిలోని పలు ప్రభుత్వ వసతి గృహాలను గురువారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వండుతున్న ఆహార పదార్థాలను, డైనింగ్ హాల్, హాస్టల్ పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ, మరుగుదొడ్లను పరిశీలించారు. సీజనల్ వాధ్యులు రాకుండా తీసుకోవాల్సిన చర్యలను ఉపాధ్యాయులకు, నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో కొండపాక తహసీల్దార్ దిలీప్‌నాయక్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, వైద్యాధికారి శ్రీధర్, దుద్దెడ పంచాయతీ కార్యదర్శి చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

సరుకులు అందజేస్తున్న ప్రతినిధులు

కోహెడ, సెప్టెంబర్ 5 : మండల కేంద్రంలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి ఇండ్లు కూలి నిరాశ్రయులైన మూడు కుటుంబాలకు గురువారంలయన్స్ క్లబ్ మండల ప్రతినిధులు నిత్యవసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ప్రసాద్‌రావు, పొన్నాల లక్ష్మణ్, సుధాకర్‌రావు, ప్రసాద్, జగన్‌రెడ్డి, సంతోశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుస్నాబాద్, సెప్టెంబర్ 5 :మున్సిపల్ పరిధితో పాటు హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఏ దుర్గా శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 132కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో చేపడుతున్న మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామన్నారు. వినియోగదారులు సహకరించాలన్నారు.

చేర్యాల : జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన కర్రోళ్ల విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

గురువులకు వందనం

- జిల్లాలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం
- ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

సమాజంలో ఉపాధాయ్యుల పాత్ర వెలకట్ట లేనిది. బాల్యం నుంచే చిన్నారులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడానికి తీవ్రంగా శ్రమిస్తారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు అందజేశారు. చేర్యాల మండల పరిధిలోని ఆకునూరు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కర్రోళ్ల విజయ్‌కుమార్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి ఆయనను సన్మానించారు. విద్యారంగంలో ఉత్తమ సేవలు అందించిన సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల భౌతిక శాస్త్రం విభాగాధిపతి డాక్టర్ మధుసూదన్ రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. అలాగే పలు పాఠశాలలు, కళాశాలల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకులను సన్మానించారు.

- న్యూస్ నెట్‌వర్క్, సిద్దిపేట జిల్లా, సెప్టెంబర్ 5

సిద్దిపేట టౌన్ :ఉత్తమ అధ్యాపక అవార్డు అందుకుంటున్న మధుసూదన్

అక్కన్నపేట: ఉపాధ్యాయ వేడుకల్లో పాల్గొన్న ఎంపీడీవో, ఉపాధ్యాయులు

గజ్వేల్ : డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

దుబ్బాక : ఉత్తమ ఉపాధ్యాయుడు మధుసూదన్‌ను సన్మానిస్తున్న అధికారులు

తొగుట : వెంకట్రావుపేటలో హెచ్ఎంను సన్మానిస్తున్న పాఠశాల కమిటీ సభ్యులు



మద్దూరు(ధూళిమిట్ట): అధ్యాపకులను సన్మానిస్తున్న విద్యార్థులు

కొండపాక(కుకునూరుపల్లి) : కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో..

కొమురవెల్లి: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

హుస్నాబాద్ : సన్మానం పొందిన ఉపాధ్యాయులతో మున్సిపల్ చైర్‌పర్సన్



బెజ్జంకి : ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంపీడీవో, ఎంఈవో

కోహెడ : ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు